# కె.యస్.యన్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల – అనంతపురము

## వినతి పత్రము

గౌరవనీయులైన కళాశాల ప్రధానాచార్యుల వారికి

ఆర్యా!

9-7-2017 న "వ్యాసపౌర్ణమిని పురస్కరించుకుని ఈ రోజు మన కళాశాలలో ద్వితీయ భాషా విభాగముల ఆధ్వర్యంలో "గురుపౌర్ణమి" నిర్వహించాలని సంకల్పించాము. ఈ కార్యక్రమం ఈరోజు 12 గంటలకు మన కళాశాల సెమినారు హాలులో నిర్వహించబడుతుంది. ఈ కార్యక్రమానికి అనుమతిని ఇవ్వవల సినదిగా ప్రార్థిస్తున్నాము.

ధన్యవాదములతో

అనంతపురము,
10-7-2017.

కళాశాల ద్వితీయ భాషా విభాగములు

తెలుగు విభాగము

బి. హేమమాలిని

బి. ప్రహ్లాద

హిందీ విభాగము

జె. కృష్ణవేణి

సంస్కృత విభాగము

కె. కాశీ విశ్వేశ్వర శర్మ

# కె.యస్.యస్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల – అనంతపురము

## సర్కులర్

వ్యాసపౌర్ణమిని పురస్కరించుకుని ఈరోజు అనగా 10-7-2017న ఉదయం 12 గంటలకు కళాశాల సెమినార్ హాలులో సభాకార్యక్రమం నిర్వహించబడుతుంది. కావున కళాశాల విద్యార్థినులు అద్యాపక,అధ్యాపకేతర సిబ్బంది అందరూ తప్పనిసరిగా సమావేశానికిరావలసిందిగా మనవి.

కళాశాల ద్వితీయ భాషా విభాగములు

# వ్యాస పౌర్ణమి సందర్భంగా నిర్వహించిన గురుపూజోత్సవ సభా కార్యక్రమ చిత్రమాలిక













# గుఱ్ఱం జాషువా సంస్మరణ సభా కార్యక్రమ నిర్వహణ – నివేదిక

| | | |
|---|---|---|
| కార్యక్రమం పేరు | – | గుఱ్ఱం జాషువా సంస్మరణ సభ |
| నిర్వహించిన సందర్భం | – | జాషువా వర్ధంతి దినోత్సవం |
| నిర్వహించిన తేది | – | 24-07-2017 |
| కార్యక్రమ నిర్వాహకులు | – | ద్వితీయ భాషల విభాగములు మరియు సాహితీ స్రవంతి అనంతపురం శాఖ |
| పాలొన్న వారు | – | కళాశాల ప్రధమ సంవత్సర విద్యార్థినులు, ఉపన్యాసక, ఉపన్యాసకేతర సభ్యులు |
| సభాధ్యక్షత | – | కళాశాల ప్రధానోపన్యాసకులు |
| ముఖ్య అతిథి | – | ప్రాచార్య రాచపాళెం చంద్రశేఖర్ రెడ్డి, విశ్రాంత ఆచార్యులు, శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం |
| కార్యక్రమ నిర్వహణోద్దేశ్యం | – | జాషువా జీవిత విశేషాలను, ఆయన రచనలను, ఆయన జీవితంలో ఎదుర్కొన్న సంఘర్షణను గురించి, రచనా విశిష్టతను గురించి తెలియజేయడం. |

కె.యస్.యన్ ప్రభుత్వ మహిళా కళాశాలలో గుఱ్ఱం జాషువా వర్ధంతిని పురస్కరించుకుని కళాశాల ద్వితీయ భాషల విభాగములు మరియు సాహితీ స్రవంతి నగర విభాగం సంయుక్తంగా సంస్మరణ సభను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రధానోపన్యాసకులు డా॥ పి. కళ్యాణి అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం తెలుగువిభాగంలో ప్రాచార్యులు,కేంద్ర సాహిత్య అకాడమీ దక్షిణ భారత గౌరవ సలహాదారు అయిన డా॥ రాచపాళెం చంద్రశేఖర్ రెడ్డి గారు వ్యవహరించారు. సభాధ్యక్షులు మాట్లాడుతూ జాషువా జీవితం, సాహిత్యం సంఘర్షణలో రాటు తేలాయని, కులతత్వానికి ఎదురు నిలిచి పోరాడిన ధీరుడని, అగ్రకులాల ఆధిపత్యంలో ఉన్న సాహిత్యాన్ని అందరికీ అందుబాటులోనికి తీసుకురావడంలో, తన జాతి గళాన్ని అందరికీ వినిపించడంలో ఆయన కృతకృత్యులయ్యారని అన్నారు.

ముఖ్య అతిథి ప్రాచార్య రాచపాళెం గారు జాషువా జీవిత విశేషాలను, ఆయన సాహిత్య విశిష్టతను విద్యార్థినులకు అర్థమయ్యే సులభమైన భాషలో చక్కగా విశ్లేషించారు. జాషువా ఆధునికమైన కవితా వస్తువును కూడా తనకెంతో ఇష్టమైన పద్యశైలిలోనే రచన చేశాడని, ఆయన రచనలలో ఎంతో వైవిధ్యమున్నదని చెప్పారు. సాహితీ స్రవంతి నగర విభాగ సమన్వయ కర్త సుధాకర్ గారు మాట్లాడుతూ జాషువా గొప్పదనాన్ని, సాహితీ లోకంలో ఆయనకున్న స్థానాన్ని కొనియాడారు. అనంతరం ముఖ్య అతిథికి శాలువా మరియు పుష్పగుచ్ఛంతో చిరు సమ్మానం జరిగింది. వందన సమర్పణ మరియు జాతీయ గీతాలాపనతో సభ ముగిసింది. ఈ కార్యక్రమంలో ద్వితీయ భాషల విభాగాధిపతులు బి. హేమమాలిని, జె. కృష్ణవేణి, కె.కె.వి. శర్మ, కళాశాలలోని ఇతర ఉపన్యాసకులు, సాహితీ స్రవంతి నగర అధ్యక్షుడు రసూల్, సమన్వయ కర్త, సుధాకర్ మరియు కళాశాల విద్యార్థినులు పాల్గొన్నారు.

కళాశాల ప్రధానోపన్యాసకుల సంతకం

# గుఱ్ఱం జాషువా సంస్మరణ సమావేశ చిత్రమాలిక






వక్త ఉపన్యాసం

కళాశాల ఉపన్యాసకుల ప్రసంగం




